# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

T MEDIA
తెలుగు డిజిటల్

బుధవారం
22 జూలై 2026

www.tmedia.net.in




## లార్డ్స్ శతకంతో రోహిత్ అందరి నోళ్లు మూయించాడు.



వచ్చే వండే ప్రపంచకప్ ఆడాలని అనుకుటున్న రోహిత్ శర్మ లార్డ్స్ శతకంతో వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టాడు. ఫామ్‌లేమపై వస్తున్న విమర్శలు.. కేరీర్లో ఆఖరి మ్యాచ్ అంటూ వైరలవుతున్న కథనాలకు తన స్థాయిలో బదులిచ్చాడని మాజీ ఆటగాడు రవి శాస్త్రి, అన్నాడు. తన సామర్థ్యంపై కొత్తగా పుట్టుకొచ్చిన సందేహాలను పటాపంచలు చేసిన హిట్‌మ్యాన్ తనను వేలెత్తి చూపిస్తున్న వాళ్ల నోళ్లు మూయిస్తునాడని శాస్త్రి వెల్లోన్నాడు.

## రోహిత్ నన్ను క్షమించు.. అందుకే అప్పుడు నిన్ను నమ్మలే..!



లార్డ్స్ శతకంతో విమర్శలకు చెంప చెల్లుమనిపించిని రోహిత్ శర్మకు సంజూ శాంసన్ సారీ చెప్పాడు. టీ20 వరల్డ్‌కప్ 2026లో తనకు అవకాశం లభిస్తుందని రోహిత్ చెప్పినా.. తాను నమ్మలేదని శాంసన్ తెలిపాడు. 'స్వదేశంలో ముగిసిన పొట్టి ప్రపంచేప్ప సమయంలో నేను రోహిత్‌ను నమ్మలేదు. అందుకు ఇప్పుడు సారీ' అని మంగళవారం శాంసన్ వెల్లోన్నాడు. అంతేకాదు మెగా ఈవెంట్‌లో తనను తాను ఆత్మవిమర్శ చేసుకున్న తీరును సంజూ తెల్లవించాడు.

## ఆగస్టులో హాకీ వరల్డ్‌కప్.. భారత కుర్రాళ్లకు భలే ఛాన్స్



ఎఫ్ఐహెచ్ పురుషుల హాకీ వరల్డ్ కప్ సమీపిస్తోంది. నెదర్లాండ్స్ వేదికగా అగస్టులో ఈ మెగా టోర్నీ జర్నీగనుంది. దాంతో, మంగళవారం 20 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది హాకీ ఇండియా. అంతర్జాతీయ అనుభవమున్న సీనియర్లు, ప్రతిభావంతులైన జానియర్ల కు స్క్వాడ్‌లో చోటు దక్కింది. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం అందుకున్న హర్మనప్రీత్ సింగ్ సారథ్యంలో భారత హాకీ జట్టు వరల్డ్‌కప్ బరిలో దిగనుంది.

## 'లాస్ట్ కాదు ఇదే విజయ్ ఫస్ట్ మూవీ' - డైరెక్టర్ వైరల్ కామెంట్స్




కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ చివరి మూవీగా 'జననాయగన్' మరో రెండు రోజుల్లో ఆడియన్స్ ముందుకు రానుంది. దాదాపు 6 నెలల సుదీర్ఘ విరామం అనంతరం జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీగా రిలోజ్ కానుంది. విజయ్‌కు ఇదే లాస్ట్ మూవీ కావడంతో, తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న డైరెక్టర్ హెచ్.వినోద్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విజయ్‌కు ఇదే ఫస్ట్ మూవీ అని అన్నారు. దీంతో ఈ కామెంట్స్ ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అంటే విజయ్ రాజకీయాలతో పాటు సినిమాలను కూడా కొనసగాగిస్తారా? లేక వేరేదేమైనా అయి ఉంటుందా?



## రాజాసాబ్ ప్రొడ్యూసర్‌కు ప్రభాస్ బిగ్ ఆఫర్!

ఇండియా బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్, కల్ట్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న 'స్పిరిట్' మూవీ నుంచి ఇంటెస్టింగ్ అప్డేట్ వచ్చింది. అయితే ఈసారి వచ్చిన అప్డేట్ సినిమా మేకింగ్ గురించి కాదు ప్రొడక్షన్ గురించి కావడం విశేషం.




పాన్‌ఇండియా రేంజ్ లో రానున్న స్పిరిట్ కర్ణాటక డిస్ట్రిబ్యూషన్‌ను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-ఏషియన సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ దక్కించుకున్నాయి. ఈ మేరకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసుకుంది. కాగా, టీ సిరీస్, భధకాళీ బ్యానర్లపై గుల్షన్ కుమార్, ప్రణవ్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 05న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.